క్లుప్తంగా

కేసు నమోదు

చెన్నారావుపేట : అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహించినందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డితో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు. సోమవారం రాత్రి చెన్నారావుపేటలో అనుమతులు లేకుండా దొంతి ప్రచారం నిర్వహించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీమా కుటుంబానికి ధీమా



సంగెం : ప్రతి వ్యక్తి బీమా చేసుకుంటే కుటుంబానికి ధీమా ఉంటుందని ఏకశిల పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు చిర్ర మొగిళి అన్నారు. మండలంలోని కుంటపల్లిలోని ఏకశిల పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడైన చిర్ర సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అభయనిధి, బీమా డబ్బులు మొత్తం రూ రూ.1,91,682లు మంగళవారం మృతుడి భార్య కరుణశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు కొమ్ముల సామ్యేల్, డైరెక్టర్లు, గణకుడు కూచన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



చెన్నారావుపేట: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని హెచ్ఎం అండెం కర్ణాకర్ అన్నారు. మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో మంగళవారం స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో మేడి రమేష్‌గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, ఆరె రాజు, అల్లంనేని రవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం తనిఖీ

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి ప్రజలు సహకరించాలని కోరారు.

బీజేపీని ఓడించండి

ఐనవోలు: మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. మండలంలోని గర్మిళ్లపెల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో దర్శనాల సంపత్, కే నారాయణరెడ్డి అధ్యక్షతన సీపీఎం జనరల్ బాడీ సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకిక దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. గర్మిళ్లపెల్లి సీపీఎం కార్యదర్శిగా రామ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి



కరీమాబాద్ : లక్ష్మీపురంలో ప్రచారం చేస్తున్న అరూరి రమేశ్



పర్వతగిరి : గులాబీ కండువాలు కప్పుతున్న అరూరి

- కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మరు
- బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్

కరీమాబాద్: వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని బీఆర్ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 43వ డివిజన్ లక్ష్మీపురంలో మంగళవారం పర్యటించారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటు, బీజేపీ వస్తే మోటార్లకు మీటర్లు పెడతారని విమర్శించారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని రమేష్ కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఉదయ్‌కిరణ్, కార్పొరేటర్ అరుణ, స్పందన్, షణ్ముఖరెడ్డి, గౌస్, అర్చన, షకీల్, జోగిరెడ్డి, కుమారస్వామి, క్రాంతి, శివ, బాబు, శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

పర్వతగిరి : మండలంలోని ఏనుగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యకార్యకర్తలు గిద్దె దయాకర్ రెడ్డి, దమ్మిశెట్టి రాజు, గడ్డం వెంకన్నలు మంగళవారం వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి రమేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ బోయినపల్లి యుగేంధర్‌రావు, మండల యువత అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, గ్రామ మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దమిశెట్టి నర్సింగం, మాజీ ఉపసర్పంచ్ సతీష్‌రావు, అశోక్, సుధాకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



హసన్‌పర్తి : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

వర్ధన్నపేట: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో గౌడ సంఘాల జేఏసీ సమావేశం పూజారి రఘు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చిర్ర రాజు మాట్లాడుతూ అరూరి రమేష్‌కు గౌడ సంఘాల జేఏసీ పూర్తి మద్దతు తెలిపుతున్నట్లు ప్రకటించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో చెట్టు పన్ను పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, అమ్మగోని స్వామిరాములు, శ్రీనివాస్, రాజమణి, శ్రీనివాస్, అనిల్, శ్రీధర్, రాజు, వేణు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన అరూరి

వరంగల్: వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని డివిజన్లను అభివృద్ధి చేసి, పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కే దక్కుతుందని వరంగల్ జిల్లా సమన్వయ రైతు కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్ అన్నారు. ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం 14వ డివిజన్ ఏనుమాముల, బాలాజీ నగర్‌లలో సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 116/117 బూత్‌ల పరిధిలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పత్రి రాజపోశాలు, పత్రి సుభాష్, గంధం గోవిందు, వస్తం యాదగిరి, హితేష్, యాకస్వామి, కిశోర్, సంపత్, పరమేశ్వర్, రమేష్, కుమారస్వామి, సాంబయ్య, రాజేష్ పాల్గొన్నారు.



వరంగల్ : ఏనుమాములలో ప్రచారం చేస్తున్న లలితాయాదవ్, తదితరులు

బీఆర్ఎస్ భారీ ర్యాలీ

హసన్‌పర్తి : అరూరి రమేశ్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని ముచ్చర్లలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అరూరిని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సూర ప్రమోద్, శ్రీధర్, పాల్, ప్రతాప్, రాకేష్, రాజు, సాంబశివారెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో విధులు నిర్వహించి బదిలీపై, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో పనిచేసి గెజిటెడ్ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొందిన జన్నపురెడ్డి ఉమారాణి, బదిలీపై వెళ్లిన రమణారావు, గొడుగు శ్రీనివాస్, ఆమంచ రవికుమార్‌లను సన్మానించినట్లు ఆమె తెలిపారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని, ఎక్కడ ఉన్న విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విధి నిర్వాహణలో సహకరించిన విద్యాకమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, మాధవి, మమత, సుందర్, మురళి, రవీందర్, మోహన్‌రావు, కృష్ణ, జాహెద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.



సన్మాన గ్రహీతలతో ఉపాధ్యాయ బృందం

అయ్యప్పస్వామి ఆలయంలో పడిపూజ

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం 12వ రోజు 23వ మండలపూజ, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రాత్రి కార్తీకమాసాన్ని పురస్కరించుకొని బ్రహ్మశ్రీ శ్రీమాన్ శ్రీ సి.వెంకటేష్‌శర్మ చేతుల మీదుగా పడి పూజ ప్రారంభించారు. పడిపూజ దాత చింతల నిరంజన్ శిరస్సుపై స్వామివారి విగ్రహం తీసుకురాగా 18 పడిమెట్లపై స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీరాంతఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, దొడ్డ వేణు, మల్యాల రాజు, పాలకుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పడిపూజ నిర్వహిస్తున్న అర్చకులు

తప్పి వచ్చిన మహిళ సఖి కేంద్రానికి తరలింపు

సంగెం: మండలంలోని గవిచర్లకు తప్పిపోయి వచ్చి గత మూడు నెలలుగా ఒంటరిగా తిరుగుతున్న మహిళను స్థానికుల సమాచారంతో సఖి కేంద్రానికి తరలించినట్లు వరంగల్ సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ వల్లె శ్రీలత తెలిపారు. కుటుంబ కలహాలతో విసిగి వేసారి ఇంట్లోంచి బయటకు వచ్చిన మహిళ గురించి సఖి కేంద్రం సిబ్బంది ఆరా తీయగా తన పేరు అన్నపూర్ణ(50) శివనగర్, వరంగల్ అని తెలిపిందన్నారు. ప్రస్తుతానికి ఆమెను సఖి కేంద్రానికి తరలించి కౌన్సెలింగ్ చేసి ఆ మహిళ చెప్పిన అడ్రస్ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సఖి కేంద్రం కౌన్సిలర్లు సుధ, నిర్మలదేవి తదితరులు పాల్గొన్నారు.



అన్నపూర్ణతో మాట్లాడుతున్న సఖి సిబ్బంది

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చెన్నారావుపేట: ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సై తోట మహేందర్ అన్నారు. స్థానిక సిద్దార్థ హైస్కూల్ 4వ తరగతి విద్యార్థులు మంగళవారం వాహనాదారులకు హెల్మెట్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనం నడిపే వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు.కార్యక్రమంలో సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, హెచ్ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, మేడి రమేశ్, బొనగాల రమేశ్, జున్నుతుల కవిత, బొజ్జ స్వప్న, కుండె రోజా, కవిత, విష్ణులు ఉన్నారు.



అవగాహన ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, ఎస్సై, ఉపాధ్యాయులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

విద్యారణ్యపురి: ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం లాంటిదని, దాన్ని ఓటర్లందరూ వినియోగించుకోవాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామెర నర్సయ్య సూచించారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో 'అమ్మ.. నాన్న ఇవ్వండి హామీ' అనే కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు విలువ గురించి వివరించి వారు తప్పనిసరిగా ఓటు వేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి విద్యారణ్యపురి, గోపాలపురం అధ్యక్షుడు దామోదర్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగేందర్, ఉపాధ్యక్షులు నర్సయ్య, కొంగారపు రాజేందర్, కొండేటి మల్లారెడ్డి, రాజమౌళి, హైస్కూల్ హెచ్ఎం జగన్, పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

హసన్‌పర్తి: ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి ఉపాధ్యక్షుడు ఎన్.నర్సయ్య పిలుపునిచ్చారు. నగరంలోని 53, 55, 56వ డివిజన్‌ల్లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు ఆయుధం లాంటిదని వివరించారు.

వర్గ సామాజిక పోరాటాలకు బలం చేకూర్చండి



నర్సంపేట : సామాజికవర్గ ప్రజా ఉద్యమాలకు బలం చేకూర్చే విధంగా కెమెరా గుర్తుకు ఓటు వేసి నోట్లను పంచే అభ్యర్థులను ఓడించాలని ఎంసీపీఐ (యూ) ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం షాపులు, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, పెద్దారపు కుమారస్వామి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆదరించి ఆశీర్వదించండి

కమలాపూర్: అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన హుజూరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని ఆయన సతీమణి ఈటల జమున కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.

గెలిపిస్తే ఉచిత వైద్యం అందిస్తా

పరకాల: అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీప్రసాద్‌రావు హామీ ఇచ్చారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీసీ బిడ్డగా బరిలో ఉన్న తనను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, కౌన్సిలర్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

కమలాపూర్: కారు అదుపుతప్పి పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటన మండలంలోని ఉప్పల్–కమలాపూర్ గ్రామాల మధ్యలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. జమ్మికుంట మండలం కేశవాపూర్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు కారులో కేశవాపూర్ నుంచి వరంగల్‌లో జరిగే ఓ ఫంక్షన్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఉప్పల్–కమలాపూర్ మధ్య పెద్దచెరువు మత్తడి సమీపం మలుపు వద్ద కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో మైస సరోజన అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే క్షతగాత్రురాలిని వరంగల్ ఎంజీఎంకి తరలించారు. కాగా కారులో ప్రయాణిస్తున్న మిగతా ముగ్గురు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

ఐనవోలు: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 500 బైక్‌లతో ర్యాలీ చేపట్టి చేతిగుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు.

ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అసెంబ్లీకి వెళ్తా



ఖానాపురం : బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట : మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట రూరల్ : సర్వాపురం ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది

నర్సంపేట: నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో 51వేల మెజార్టీ సాధించి రెండోసారి అసెంబ్లీకి వెళ్తానని బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కేసీఆర్ సీఎం అయితేనే మరిన్ని పథకాలు వస్తాయన్నారు. చేసిన పనుల్లో తప్పులు ఉంటే సవరణ చేసుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ ఏం చేసిందో, 30 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న వారు ఏం చేశారో ప్రజలకు తెలపాలన్నారు.

బీఆర్ఎస్‌దే గెలుపు ఖాయం

నల్లబెల్లి : ప్రజాసంక్షేమ పథకాల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బీఆర్ఎస్‌దే మరోమారు గెలుపు ఖాయమని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి అన్నారు. మండలంలోని కొండాపూర్ శివారు మురళీనగర్‌లో బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటా ప్రచారం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్

దుగ్గొండి: మండలంలోని గుడ్డేలుగులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమలాపురం రాజేశ్వర్‌రావు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పెద్ది కోసం ప్రచారం

ఖానాపురం: పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని మనుబోతులగడ్డలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బండమీదిమామిడితండాకు చెందిన పలువురు యువకులు ఎంపీపీ ప్రకాశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రానికి చెందిన వికలాంగులు పెద్దికి మద్దతు తెలిపారు.

నర్సంపేట రూరల్ : పట్టణంలోని సర్వాపురంలో 4 ,16 వార్డుల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డులో వంద మంది కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు మాట్లాడారు.

అభివృద్ధి కావాలా.. గుండాగిరి కావాలా



పరకాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల : రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న చల్లా ధర్మారెడ్డి

- తొడలు కొట్టి, మీసాలు తిప్పేవాడు సేవ చేస్తాడా
- ఆలోచించి ఓటు వేయండి
- బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి 'చల్లా'
- పట్టణంలో భారీ రోడ్‌షో

పరకాల: ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో మళ్లీ గుండాగిరి కావాలా.. అభివృద్ధి కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. బలవంతంగా పరకాల నియోజకవర్గ బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి గుండాలను వెంటపెట్టుకొని తిరుగుతున్నాడని ఆరోపించారు. పట్టణంలో మంగళవారం అంబేడ్కర్ కూడలి నుంచి బస్టాండ్ వరకు చేపట్టిన ర్యాలీకి వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ధర్మారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్‌ను సాధించుకోవడంతో పాటు దేశంలో అతిపెద్ద పరిశ్రమను స్థాపించుకోవడం జరిగిందన్నారు. ఆయా పరిశ్రమలతో వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దళితబంధు విషయంలో ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళన చెందొద్దన్నారు. విడతల వారీగా దళితబంధు వర్తింపచేస్తామన్నారు. డిసెంబర్ 15వ తేదీన ప్రారంభించనున్న కైటెక్స్ కంపెనీ ద్వారా 11వేల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో ఓట్ల కోసం వస్తే తెలంగాణకు ఏమి చేశారో నిలదీయాలని ప్రజలకు సూచించారు. 'మీసాలుతిప్పి, తొడలు కొట్టినోడు అభివృద్ధి చెస్తాడా.. సరిగ్గా ఊరి పేర్లు తెలియని రేవూరి గెలిస్తే ఏం చేస్తాడు' అని అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ వాగ్దానాలు చెప్పే కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. 10 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయ్యాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నిప్పాని హైమావతి, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్నే గెలిపించాలి

గీసుకొండ : ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే ప్రజలు గెలిపించాలని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 16వ డివిజన్ ధర్మారంలో బీఆర్ఎస్ పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం భారీ ర్యాలీ, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో జరిగిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోయి గోసపడొద్దని అన్నారు. నాయకులు రాజయ్య, చిన్న, కిశోర్, రాజు, ఈశ్వర్, మల్లేశం, బాబు, రాజు ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నర్సంపేట : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, వడ్డెర సంఘం బాధ్యుడు ఓర్సు రాజేందర్, 12వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ బాధ్యులు ఎరకలి రాజిరెడ్డి, రామగిరి రవిలు మంగళవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ నర్సంపేట అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, ఓడీఎంఎస్ మాజీ చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాకుబ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సాంబరెడ్డి పాల్గొన్నారు.